


అంబా రాతికేసి ఒళ్లు రాసుకుంటున్న ఆవు పిలుపు. చిన్న దూడ, పెద్ద దూడ మోరలెత్తి తిరిగి దించేసుకున్నాయి. గడ్డి మెయ్యడంలోనే వాటి ధ్యాస.

ఇక నెమరు వేసుకోవడమే తరువాయి.

ఆవు వట్టిపోయింది. చిన్న దూడకి ఇంక తల్లి పాలు అవసరం లేదు.

చలమయ్య కిటికీ ఊచలు పట్టుకుని గుంజుతున్నాడు.

రోజుకి రెండు సార్లయినా ఆవుల సాలలోకి వెళ్లే అతను అటువైపు కాలు పెట్టలేదంటే పెద్ద కారణమే వుంది.

ఇల్లు కట్టే నాలుగు పైసలు వెనకేసిన అతను ఉద్యోగం నుండి విరమణ పొందిన తరువాత చేతులు ఉత్తివయ్యాయి.

కొడుకులు దగ్గరికి రారు. తండ్రి నుండి ఏమీ కోరడం లేదు.

**1988 వినాయకచవితి కాలం దాటని కథల పోటీలో రు. 75/-లు గెల్చుకున్న కథ.**

సరిగ్గా పెద్దావు ఈనినప్పుడు అంటే పెద్ద దూడ, ఇప్పటి చిన్నావు పుట్టినప్పడే పెద్ద కొడుకు హరీశ్ పుట్టాడు.

ఏపుగా ఆవు పెయ్య పుడితే హరీశ్ ఎందుగా పుట్టాడనుకున్నారు.

కొడుకుకి తండ్రి చేసిన సేవ ఇంతా అంతా కాదు. డబ్బు బాగా ఖర్చు చెయ్యాల్సొచ్చింది మందులకోసం, ప్రత్యేకించిన ఆహారం కోసం.

రెండవ వాడు గిరీశ్ పుష్టిగా పుట్టి తల్లికి చుక్కలు చూపించాడు.

"నాన్నా! ఇటువైపు వాటా నాది. అటువైపు వాటా తమ్ముడిది."

"మా భార్యల నగలు మావి. మీ సంగతి మాకు తెలీదు. ముసలి ఆవుని ఏం చేసుకుంటారో? అది మాకు అఖర్లేదు."

అన్నదమ్ములిద్దరు చెప్పేశారు నిక్కచ్చిగా. తల్లి నగలు కూతురు పెళ్లికి పెట్టగా మిగిలింది పుస్తెల తాడు ఒక్కటే చలమయ్య భార్యకి.

చలమయ్య ఆవు కూడా మేస్తున్నది.

కడుపులో ఎంత దాచుకోగలిగితే అది దాని సంపద.

బయటి గడ్డి ఇంక తనది కాదని దానికి తెలుసు.

మరైతే కనీసం ఒక పూట భోజనం ఉంచుకునేందుకు కడుపులో మరొక సంచి లేకపోయింది చలమయ్యకి.

—శింగిసెట్టి సంజీవరావు


## పెండ్లికి ముందు, పెండ్లి తరువాత



అన్నిరకములైన వ్యాధులను ఇంకా నపుంసకత్వాన్ని, హస్త ప్రయోగమువలన నరాల బలహీనతకు, స్వప్న మందు వీర్యస్ఖలనము వలన బలహీనతకు (V D) గనేరియా, సిఫిలిస్, ఇంకా సంతానములేనివారు సంతానమును కలిగించుకొండి. ఈ వ్యాధులకు సుమారు ఎన్నో సంవత్సరములు అనుభవముగల డాక్టరు ఎం. హెచ్. మల్లిక్ (Govt. Regd) గారితో చికిత్స పొందవలెను. వీరి చికిత్స మంచి వేలాది ప్రజలు రోగముల నుంచి సుఖపడినారు.

సూచనము: మీరు ఏ రోగము వున్నా పర స్థలమునుంచైనా పోస్టుద్వారా పత్రము వ్యవహరించుకొని మందులు పోస్టు పార్సిల్ ద్వారా తెప్పించుకొని ఉపయోగించుకొనవచ్చును. మీరు మీ దాంపత్య సుఖమును పొందండి.

*సంప్రతించు వేళలు: ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 8 గం. వరకు*
*ఆదివారం కూడా పనిచేయును.*

### మల్లిక్ డిస్పెన్సరి

34/2, శ్రీ హరిరాం కాంప్లెక్స్, సాగర థియేటర్ ప్రక్కన
కెంపేగౌడ రోడ్డు బెంగుళూరు- 560 009

